R.No.M 3152. LICENCE NO. 4.

Estd. 1930

# జమీన్‌రైతు

ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY. NELLORE. (S. I.)

సంపాదకుడు: పెళ్ళకూరు గోపాలకృష్ణారెడ్డి, ఎం. ఏ. యల్ యల్. బి., ఎఫ్. ఆర్. ఇ. ఎస్

| సంపుటం 19 సంచిక 40 | శుక్రవారం—3-10-47—నెల్లూరు. | వెల 0-2-0 |
|---|---|---|

## కాశ్మీర్ ప్రజానాయకుల విడుదల

★

కాశ్మీర్ జాతీయమహాసభ అధ్యక్షుడు, అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు అయిన షేక్ మహమ్మద్ అబ్దుల్లా జాతీయమహాసభకు చెందిన యితర ప్రజానాయకులను బేషరతుగా విడుదల చేశారు. కాశ్మీర్ ప్రభుత్వం కొంతమంది నాయకులపై నడుస్తున్న కేసులను ఉపసంహరించుకొనడంతో, మరికొంతమందిపైగల అరెస్టువారంట్లను, బహిష్కరణాజ్ఞలనుకూడా రద్దుచేసింది. దీనితో ప్రభుత్వంపై జరిపించిన పోరాటంలో ప్రముఖపాత్ర వహించిన తదితర ప్రజానాయకులందరిని కాశ్మీర్ ప్రభుత్వం విడిచిపెట్టవలసిందిగా ఉత్తరువు చేసింది.

# "ప్రజాసహకారంలేనిదే మద్యనిషేధం విజయంకానేరదు"

భాగ్యవంతులు త్రాగినా పరవాలేదని, యిది కేవలం పేదలకోసరం చేయబడిందని, యిదివరకు త్రాగమని ప్రోత్సహించిన ప్రభుత్వం యిప్పుడు త్రాగితే జైలుకు పంపుతుందని—ప్రజాసహకారం లేనిదే యిది విజయవంతంకావడం కష్టతరంకాబట్టి ప్రజలందరు ప్రభుత్వంతో సహకరించి మద్యనిషేధాన్ని విజయవంతం చేయాలని—

## ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారి ప్రబోధం

ఆర్థిక మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు జిల్లాలో మద్య నిషేధ ప్రచార కార్యక్రమ సందర్భములో 29 తేది సాయంత్రం 6 గంటలకు సూళ్లూరుపేట వచ్చేసిరి. అప్పుడు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు వేనాటి వెంకటరెడ్డి, జిల్లా జమీన్ రైతు సంఘ కార్యదర్శి బద్దెపూడి పేరారెడ్డి, అధికార వర్గము మంత్రిగారికి స్వాగతమిచ్చి పుష్పమాలాలంకృతులను జేసిరి. తరువాత మంత్రిగారు కోటపోలూరు పోయిరి.

### కోటపోలూరు

అప్పుడు గానపత్యులు శ్రీ బద్దెపూడి వెంకట నారాయణరెడ్డిగారు మంత్రిగారికి పూలమాలవేసి, మేళతాళములతో సగౌరవముగా తీసుకొనిపోయిరి. సభలో వెంకటనారాయణ రెడ్డిగారు గోపాలరెడ్డి గారికి గ్రామం తరఫున స్వాగతమిచ్చి కోటపోలూరులో పది సంవత్సరాలుగా కల్లు, సారాయి అంగళ్ళులేవని చెప్తూ, మద్య నిషేధ ప్రబోధం ప్రథమంలో తమ గ్రామంలో జేసినందుకు మంత్రికి కృతజ్ఞత తెలిపిరి.

గ్రామ పంచాయితీబోర్డు తరఫున పేరారెడ్డిగారు స్వాగతపత్రము నొసంగిరి. దానిలో మద్యనిషేధాన్ని పటిష్టపరుస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, కలకాలంగా రైతులం అనుభవిస్తున్న జమీందారీ రద్దుశాసనాన్ని ప్రవేశపెడుతున్నందుకు తమ కృతజ్ఞతను తెలియజేస్తూ, జమీందార్లకు ఎలాంటి పరిహారం యివ్వనవసరం లేదని, యినాములను తప్పక బిల్లులో చేర్చి బిల్లును వెంటనే అమలులోకి తీసుకరావాలకోరిరి.

మంత్రిగారు మాట్లాడుతూ, ఎవరి ప్రమేయములేక గ్రామస్తులే మద్యపానాన్ని నిషేధించుకొన్నందుకు గ్రామస్తుల నభినందించారు. 1920 ప్రాంతంలో మద్యనిషేధ ప్రచారంలో మన జిల్లా ముందంజవేసిందని అప్పుడు మద్యపాన అమ్మకంవల్ల వచ్చింది 228 రూపాయలేనని, యీ విషయంలో అప్పుడు అమెరికాలో మన జిల్లా నుగురించి ఎక్కువగా చెప్పుకొబడిందని నుడివిరి.

జమీందార్లకు నష్టపరిహారం యివ్వనవసరంలేదనే దానికి జవాబుచెప్తూ కొన్ని లో చాలాచిక్కులున్నాయని అయినా అయిదేండ్లు ఒక్క జమీం రైతులుమాత్రం భరించనవసరంలేదని రాష్ట్రంలోని అందరు రైతులు భరించవలసివుంటుందని చెప్పిరి

పేరారెడ్డిగారి బలవంతాన కెప్టెన్ జోసెఫ్‌రెడ్డి ప్రాక్టికల్ మెంబరుగా రెండుమాటలు, ప్రొహిబిషన్ డిప్యూటి కమీషనర్ మద్య నిషేధ కార్యక్రమ మములుపరచడంలో ప్రజాసహకారం ఎక్కువగవుండాలని నుడి



సత్యము అహింస ధర్మాది సర్వ సుగుణ
లోకకల్యాణ శుభద వితరణమును
భరత స్వాతంత్ర్య లక్ష్మి సంపాదకుండు
గాంధిబాపునకిదె నమస్కారశతము.

విరి రాత్రి భోజనానంతరం మంత్రి సూళ్ళూరుపేటకు పోయిరి.

### సూళ్ళూరుపేట

పురవీధుల్లో మంత్రిగారి వూరేగింపు తరువాత తాలూకా ఆఫీసులో బహిరంగసభ ఏర్పాటుచేయబడింది. వేనాటి వెంకటరెడ్డిగారు 1921 మద్యనిషేధ ప్రచారాన్నిగూర్చి వివరించిరి. బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు మద్యనిషేధ కార్యక్రమాన్ని విమర్శించిరి. కొంగసరంగా మత్తుపదార్థాలను తయారుచేసి తాలూకా నష్టపరిచాయదేయవద్దని చెప్పిరి.

మంత్రిగారు సుదీర్ఘంగా ఉపన్యసించిరి. "1930 లో నాకు జ్ఞాపకముంది - ఇద్దో గ్రామంలో కల్లు త్రాగవద్దని పికెటింగుచేయటకు 6 గురు స్త్రీలు ముందుకువచ్చి - లాఠీదెబ్బలకు గురియై బహుశా యీ జైలులో నిర్బంధింపబడ్డారేమో.

"అప్పుడు ప్రభుత్వం త్రాగవద్దని చెప్తే లాఠీలు ప్రయోగించింది. అరెస్టులు జరిపించింది. కల్లు, సారాయి అమ్మకాన్ని అమితంగా ప్రోత్సహించింది. అదే మద్రాసుప్రభుత్వం యిప్పుడు త్రాగితే అరెస్టుచేయుమని ఆజ్ఞాపించింది వెల్లూరుజైలుకు పంపేదానికి గూడా పుత్రుల్ని [illegible] చేయబడ్డవి 1921 లో కల్లు, సారాయిపాటలు పాడవద్దని, త్రాగవద్దని మన వెన్నెలకంటి రాఘవయ్యగారు, ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు - అప్పటికి నేను చాలాచిన్నవాణ్ణి - అప్పుడు ఏమిటేసికాలంలో జిల్లాలో ఎక్కడో మారుమూలైన దర్శి పొదిలి తాలూకాలు తిరిగి ప్రచారం చేసినారు. దానివల్ల ఆ సంవత్సరం మన జిల్లాలో గవర్నమెంటుకు 228 రూపాయలు మాత్రం వచ్చింది. యిప్పటికీగూడా లెక్కలు చూస్తే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకంటే వీటివల్ల మనజిల్లాలో వచ్చేది చాలా తక్కువమొత్తం. ఒక్కొక జిల్లాలో మద్యపానంవల్ల కోటిపైబడి రాబడి యుంటే మన జిల్లాలో మాత్రం 30 లక్షలకంటె ఎక్కువ రావడంలేదు. అందువల్ల యింతప్రచారం జరిగిన మన జిల్లాలో కొంగసారాయిని తయారుచేస్తున్నారు అనే అపవాదును రాకుండా కాపాడవలసింది ప్రజలవంతు. ప్రభుత్వం ఎన్ని శాసనాలు చేసినా ప్రజాసహకారం లేనిదే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన యీ కార్యక్రమం విజయవంతం కానేరదని, అందువల్ల ప్రజలు వేయికన్నులతో కనిపెట్టి, కొంగసారాయిని తయారుచేసేవారిని పట్టివ్వవలెనని కోరిరి.

జమీందారీ రద్దుబిల్లునుగూర్చి మాట్లాడుతూ జమీందారీ వ్యవస్థను త్వరలో ప్రారంభించవచ్చునని చాలామంది

—కొరవ 6 పేజీ

# పల్లెటూళ్లు

## బోనసులు

ధాన్యానికి బోనసులు ఎప్పుడిస్తారాని రైతులు ఎదురు చూస్తున్నారు. ఎరువులు వగైరా సేద్యపు ఖర్చులు రైతుకు తగిలేదిప్పుడే. ఇక యీ విషయం మించితే వరికోతలప్పుడిస్తే మేలు అయితే చిన్న రైతులు బహు యిబ్బందిపడతారు. కాని యీలోన మరి ఇప్పుడల్లా యిచ్చేట్లులేదు. లెక్కలంతా ఈనెలాఖరుకుగాని తయారుగావట. అప్పుడు ఒక తేదీని నిర్ణయించి యిచ్చేస్తారట.

## ధాన్య సేకరణ

కొన్నిచోట్ల పొలంలేని కూలీలవద్ద ధాన్యం వసూలు చేస్తున్నారట. డిసెంబరు ఆఖరుదాక యీ కూలీలందరు దర్శి. పొదిలిప్రాంతాల్లో ఏ మాగాణుల లనో కూలీలవద్దనున్న నోటికాడి గింజలను లాగేస్తున్నారని తెలుస్తున్నది. మహరాజుల బోలెడుపొలాలున్నవాటి ఉద్యోగులు, పెద్దరైతులు కలిసి కూలివాళ్ళను గింజలకోసం పడుపుతున్నారట. యీ కాటకపురోజుల్లో ఆ మెట్టప్రాంతాల్లో యిదేంపని? ఉన్న రైతులనుంచి పల్లగామెల్లగా ఎకరాకు మాదిరి లాగితే ఎంతధాన్యం యితరత్రా లేదు?

• • •

### బసివేపిపల్లె

మాఫూరికి బ్రాంచి పోస్టాఫీసును పెట్టి ఒక హరిజనుని పోస్టుమాస్టరుగా యేర్పాటుచేసినందుకు కృతజ్ఞులము.

— పౌరుడు.

### పూడిపల్లె

మరిశెట్టి పెదరామయ్య గ్రామకమిటీ మెంబరుగా వచ్చినప్పటినుండి గుడ్డలు, చక్కెర మాకు సరిగా ముట్టుతున్నవి.

— కామాక్షయ్య.

### కాళహస్తి

మైసూరు, హైదరాబాదు రాష్ట్రప్రజలను ఖండిస్తూ అక్కడికి సత్యాగ్రహులను పంప నిశ్చయించుకున్నారు తాలూకా కాంగ్రెసు 27 తేదినకూడి.

— సుబ్బరామదాసు.

### గూడూరు

గ్రిడ్డలూరు సమీపంలో పార్వతి మైరాగవిలో ప్రమాదం జరిగి షేక్ కాలేషా అనే కూలీ చనిపోయాడు.

— సి. సి. సుబ్బయ్య.

• • •

పంచాయితీబోర్డు తాలూకు బస్ స్టాండు షెడ్డు, హరిజనవాడలోని పాతబడి సామాన్లు యేలంవేశారు. వాటి ఖరీదెంత? ఎంతకు పోయినవి? వివరమేమిటో ఎవరికన్నా తెలుసా?

— ముని.

### పామూరు

కోఆపరేటివ్ స్టోరుకుపోతే కిర్సనాయిలు-చక్కెరకు బదులు హీనపదాలు వెలువడుతాయి.

• • •

మందుపొయ్యకపోతేమానె కొట్టకండిబాబు!

— దురంత.

### పెదఅవ్వపురం

గత నెల 10 తేది పిడపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన శ్రీరామగ్రంథాలయం స్థాపింపబడినది.

— ఆ. వి.

### రేపాల

ఆజాద్‌హింద్ గ్రంథాలయంవారు 21 తేది సమావేశమై కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారి అకాలమరణమునకు తమ సానుభూతిని తెల్పిరి.

— కార్యదర్శి.

### హైదాపురం

రివిన్యూ ఇనాస్పెక్టరుగా వుండిపోయిన పత్తెన రామయ్యగారి కృషితో వూరంతా యేకమై వూళ్ళో తగాదాలొచ్చినా పరిష్కరించుకొనుటకు, వూరి మీదవచ్చే కష్టాలు, సుఖాలు సమానంగా పంచుకొనుటకు గ్రామ పంచాయితీ సంఘాన్ని గత 10 తేది యేర్పాటుచేసికున్నారు. అధ్యక్షులు సుబ్బారెడ్డి—మరి 7 మంది సభ్యులు.

— పాఠకుడు.

సుబ్బారెడ్డిచేసిన పని బాగుంది. ఇది మన జిల్లాలో అంతటా వ్యాపకం కావాలి. జిల్లాకాదు దేశంలోనే. మరి నీ ఆదర్శపరితం కొరకు ప్రయత్నించు. కాని నీ చేసిన ప్రయత్నపు పాలిలో స్వార్థపు బొట్టు ఒకటి [illegible] కుక్కమూతిపిందెలు

వుంటవి. నీహృదయసీమలో అలాంటి భావాలకు తావు లేకుండా ప్రతిక్షణం జాగ్రత్తగావుండవలెను సుమా!

— సం.

### దీకవోలు

పిల్లలచెరువు తెగిపోయి సంవత్సరమైతే అది కొట్టి కూసుకున్నారు. మా సంగతేమి?

— ఆయకట్టుదారు

### రాపూరు

కాంగ్రెసులో చేరవలె వేహాంచి కొందరు ప్రముఖులు పాటుపడుతున్నారు. అది కాంగ్రెసు సిద్ధాంతానికే విరుద్ధమని గ్రహించండి. ఆ సంకుచితపు హృదయాలు పెట్టుకొని కాంగ్రెసులో వుండట మెందుకయ్యా?

— పావలా మెంబర్.

### వింజమూరు

ఒక్కో రైతెన్నుకు చీటీల్లో పాటపెట్టితే 600 లకు తెగితే. ఆమాదిరి 140 రైతెన్నులకు యేమవుతుందో యెవరన్నా లెక్కచెప్పగలరా?

— గుడ్లగూబ.

### కలిగిరి

టి. ఆర్. ఓ. వచ్చినప్పుడు మాఫూరికేసా లేంటు గైరాజరవుతారే కారణంచేమయా?

— దేశభక్తి

### సంగం

బోనసులు యివ్వాల్సిన పనేమిటి? చేస్తుంటే పనేమిటి - హాయిగా విచారించండి.

— కొండ.

### కడివేడు

యమ్. యస్. ఓ, టి యస్. టి, రైతులు, అంతా కలిసి ధాన్యసేకరణలో ఒకమాట అనుకొంటారే. మరల మిగతావాళ్లతనప్పుడు యిండ్లమీదకు పోవడ మెందుకు? ఇది యేవరిపని?

— పుర్రెపాటి

### కొడిగింపల

స్వేచ్ఛ సిరిలమీద మండిపడుతుంటే మేమేమి పాపంచేశాము?

— పికొల్లు

### కోవూరు

నెల్లూరు కొత్తహాల్లో మైక్యూక్కి గాలిపోతుంది. తక్కువమందిపోయేవాళ్లు ముందుజాగ్రత్తగాపోవాల.

— వెంకటేశ్వర్లు

### సంతపేట

పాతవట్టుకోని, ఊరదండిముకోని, మరల అంతా సిప్పెద్దిగారికి పోవాలని యిచ్ఛాధిపత్యం వగైరాలోయిన కల్పించుకొని అనుకుంటున్నారు. పెద్దేళ్లకు అన్నివిధాలావిమేగదా?

— అంకోటు.

### ఇనకదాపెల్లి

గ్రామపాలకులంతా అన్నదాని వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతనజరిపి గ్రామ కాంగ్రెస్ సంఘాన్ని ఏర్పాటు చేసుకొని వ్యవసాయపు పనిముట్లు చిరవిగ ఇప్పించమని, హరిజనులకు మాయకోటాలివ్వించమని, బ్రాంచి పోస్టాఫీసు పెట్టించమని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించిరి.

— వైస్‌ప్రెసిడెంట్.

### మొగల్లూరు

కనిగిరి పోలీస్ స్టేషనునుండి కెలిపరీయిస్తే కాదుగ యెవరిదివ్వకోవాలండీ?

— రికెయిలర్.

### గిద్దలకొండ

స్టోర్‌లో గింజల్లేవని పెట్టుకున్న అర్జీలను ఎరికరు తిన్నావా?

— అర్జీదారు




మీధనమునకు భద్రత త్వరపడుడు! —ప్రతిసంవత్సరము మంచిలాభము పొందుడు— గొప్ప ఆదాయమును పొందుటకు పబ్లిక్ కన్సరన్ మంచి తరుణము!

# ఆంధ్ర పిక్చర్స్ కార్పొరేషన్

(లిమిటెడ్)

## 1 వ లైను—అరండల్ పేట, గుంటూరు.

**మూలధనము 500000 అయిదులక్షలరూపాయలు—జారీచేయుటకు నిర్ణయింపబడిన మూలధనము 5 లక్షలు.**

షేరు 1కి రూ. 50. దరఖాస్తుతో అడ్వాన్సు రూ. 10. అలాట్‌మెంటు తదుపరి షేరు 1కి రూ. 15. బ్యాలెన్సు రూ. 25. డైరెక్టర్లు కోరినప్పుడు చెల్లించవలెను. 5 షేర్లు తీసుకొనువారికి కార్పొరేషన్‌లో వోటింగ్ హక్కు గలదు. 10 షేర్లు అంతకుపైన కొనువారు ఎన్నికలో వచ్చుటకు అవకాశమున్నది.

### విజ్ఞప్తి

పై కార్పొరేషన్ యిటీవల నూతనముగా మన ఆంధ్రజిల్లాలలో పబ్లిక్ (గవర్నమెంటువారివల్ల యిూకార్పొరేటెడ్ అందరు యిండియన్ కంపెనీస్ ఆక్టు 1913 ప్రకారం నెం 3 గా) రిజిష్టరు కాబడినది.

యీకార్పొరేషన్‌వారు ఆంధ్రదేశంలో బీదలకు ధనికులకు మిక్కిలి అందుబాటులోయుండులాగున స్వల్పమొత్తమునకే షేర్లు నిర్ణయించియున్నారు. ఆంధ్రులు అందరు యీకార్పొరేషన్‌యందు అభిమానముంచి ఆంధ్రులలో, విద్యావిజ్ఞానము, కళ మొదలగునవి ప్రచారము చేయుటకును, కవులు, గాయకులు, నటకులు మొదలగువారు గొప్ప మహనీయులు పండితులు మొదలగు మన ఆంధ్రులు పట్టణములయందు, చిన్నచిన్న గ్రామములయందు నివసించుచూ నివురుగప్పిన నిప్పు చందంబున ప్రకాశహీనులైయున్న వారిలభివృద్ధికి అవకాశమిచ్చుటకును మాకార్పొరేషన్‌కు తోడ్పడి వృద్ధిరించవలెను.

మనదేశములో యిట్టి చలనచిత్ర పరిశ్రమ విశేష ధనాదాయకరమైనది. అట్టి ఆదాయకరమునకేగాక దేశసౌభాగ్యమునకు, చరిత్రకు, విజ్ఞానమునకు, వేదాంతమునకు, ప్రచారమునకు, సంఘీభావమునకుకూడా వుపయోగించగలదు.

పూర్వము మనదేశమును పాలించినరాజులు దేశమందు ప్రజలలో విద్యావిజ్ఞానము, కళ, నటకులను, గాయకులను, గొప్పకవులను మొదలగువారిని ఆదరించుచుండిరి. అట్టి పోషణ జరుగకుండుటచే ఎట్టిమహనీయులు ఎచ్చటవున్నది తెలుసుకొన వీలులేకయున్నది.

ఇతర దేశములయందు తయారగు చిత్రముల సంఖ్యలో 1/6 వంతు మనదేశమందు తయారగుచున్నవి. మన ఆంధ్రరాష్ట్రమందు అసలే లేవు. ఆంధ్రులు పౌరాణిక, సాంఘిక, వైజ్ఞానికంగా అనేకచిత్రకథల చలనచిత్రములను తయారుచేయుటకు దూరదేశములైన బొంబాయి మొదలగు ప్రదేశములలోని స్టూడియోలపై ఆధారపడి తీరనివ్యయ ప్రయాసలకు గురియై యున్నందులకు మన ఆంధ్రసోదరులు లజ్జపడవలసియున్నది. అట్టి కొరతను మన ఆంధ్రులు యిప్పటికైనా గుర్తెరిగి యిప్పుడు మాచే నిర్మింపబడిన కార్పొరేషన్‌యందు పూర్తి అభిమానముంచి అభివృద్ధిలోనికి తీసుకొని రా వలెను

### కార్పొరేషన్‌వారి ముఖ్యోద్దేశములు

1 ఆంధ్రదేశములో బెజవాడ సమీపమున కృష్ణానదీతీరమందు ఫిలింస్టూడియో నిర్మించుట—

2 చలనచిత్రములు తీయుట—

3 తయారుకాబడిన వివిధ చలనచిత్రములను ప్రదర్శించుటకు టూరింగ్‌సినిమా టెంటులను ప్రతిజిల్లాయందు చిన్నచిన్న పల్లెలందు సైతము ఏర్పరచుట—

4 యితరులవల్ల తయారుకాబడిన చలనచిత్రములను తెప్పించి సరసమైన పర్సెంటేజితో ప్రతిసినిమాహాలుకు యిచ్చుట—

5 సినిమా సంబంధమగు రేడియోలు, గ్రామఫోనులు, ప్రొజెక్టర్సు, యింజన్లు వగైరా యావత్తు పరికరములు షేరుహోల్డర్లకు ప్రత్యేక ధరలకు యిచ్చుట—

6 సినిమాహాలులులేని చిన్నగ్రామములందు పర్మనెంట్ హాలుల్నునిర్మించుట—యింకా అనేక సినిమా సంబంధమైన యావత్తు వ్యాపారము చేయబడును—షేరుహోల్డర్లు, మంచి ఆదాయము పొందుటకు అవకాశము కల్గియున్నది—పై కార్పొరేషన్‌లో షేర్లు పూర్తికాకముందే మీదరఖాస్తుల పంపి లాభములు పొందండి—

### ప్రస్తుతము తీయబోవు చలనచిత్రములు.

దాన్యపిము క్తి—నవతిపోరు—గర్భపతి—శ్రీకన్యకాపరమేశ్వరీమహాత్మ్యం— యీసాంఘిక పౌరాణిక చిత్రములలో నటించుటకు అనుభవముగల్గిన నిపుణులగు నటీనటకులు కావలెను. తమ యోగ్యతాపత్రములను ఛాయాచిత్రములతో దరఖాస్తులు వెంటనే పై కార్పొరేషన్‌వారికి చేరులాగున పంపుకోవలెను. వివరములు యీదిగువ బ్రాంచిఆఫీసులనుండిగాని కార్పొరేషన్ వుద్యోగులనుండిగాని తెలుసుకొనగలరు.

**N. B** లోగడ నటకులనిమిత్తం పంపుకోబడిన దరఖాస్తులు, యిప్పుడుపంపు దరఖాస్తులకు యింటరువ్యూతారీఖు త్వరలో తెలుపబడును. అప్పుడు కార్పొరేషన్ ఆఫీసులో హాజరై సెలక్షన్‌లో పాల్గొనవలయును. సెలక్షన్‌లో ఆమోదంపొందు నటీనటకులనుమాత్రం చలనచిత్రపరిశ్రమమునకు తీసుకొనబడును ఆలసించక వెంటనే దరఖాస్తులుపంపి తమ పేరులను రిజిష్టరు చేసుకొనండి. సినిమాప్రదర్శనములకు పనికివచ్చు పౌరాణిక—సాంఘిక గాధలను వ్రాయుకవులనుకూడా తగు అభివృద్ధిలోనికి తెచ్చుట మా ఆశయము. చలనచిత్రములకు పనికివచ్చు మంచికథలు, పాటలు తయారుచేసిపంపిన కవులకు బహుమానములివ్వబడును.

### బ్రాంచ్ ఆఫీసులు

1 వై. యస్. ఆర్. ఆంజనేయులు, తిరుపూరు.
2 వి. హనుమంతరావు. కర్నూలు.
3 బి. నరసింహ్వామూర్తి. నిడుదవోలు.
4 ఎ. నారాయణరావు. బాపట్ల.
5 టి. సీతారామయ్యగుప్త. చిలకలూరుపేట.
6 పెనుమూడి సూర్యనారాయణగారు, చీఫ్ఏజెంటు. ఉత్తరసర్కార్.
7 ఎంటనేని శివరామయ్యచౌదరి, విజయనగరం—C/o హర్డాటియేటర్.
8 వి. వీరభద్రరావు. (x RM) విశాఖపట్టణం. C/o హర్డాటియేటర్.
9 (దశావతారము ఫిలిం మ్యూజిక్ డైరెక్టరు అయిన) ఎ. జె. గోపాలసింగ్. ఆర్గనైజరు, గుంటూరు.

### సెక్రటరీ

కె. వి. రాధాకృష్ణమూర్తి. B. Com. A. C. C. S. London.

### అకౌంటెంట్

వి. హెచ్. వి. యం. ప్రసాదరావు, చీరాల.

### ప్రతినిధులు

1 పోగుల రామయ్య. (Camp) పెద్దూరు, ఒంగోలుతాలూకా.
2 యం శ్రీరాములు, పొదుమూరు - రేపల్లె తా॥
3 మించాల ఆనందరావు. మునిపల్లె. బాపట్ల తా॥
4 పి. దేవదానం, బాపిస్టుపాలెం - బెజవాడ.
5 జి. పుల్లయ్య. బ్రాడిపేట - గుంటూరు.

### ప్రత్యేక ప్రతినిధులు

1 కామరాజు రామమోహనరావు—పేరాల
2 అన్నం ఆదినారాయణ—వేటపాలెం, (గుంటూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్ కార్యదర్శి)
3 వంకమామిడి రామచంద్రరావు—చీరాల
4 వేంమూరి విశ్వేశ్వరశాస్త్రీ—చీరాల
5 నందిరాజు సూర్యనారాయణ—స్వర్ణ
6 బుశరాజు వాసుదేవమూర్తి— (చీరాల ప్రొద్యూసర్ల—కష్టమర్ల కో. సొ. డైరెక్టరు)
7 లింగా నరసిం హం—ముండ్లమూరు (దర్శి తా॥)
8 ఆబ్బూరి పట్టాభి—భట్టిప్రోలు

కె. యల్. నారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్.

Telegrams: BEAUTY,
GUNTUR.

**N. B:** పై కార్పొరేషన్ వారిపుని ముఖ్యమైన పట్టణములలో, జిల్లాలలో బ్రాంచిమానేజర్లు, యేజెంట్లుగా వలెను. బ్రాంచిమానేజరుకు ప్రతినెల రు. 250. యేజెంట్లకు రు. 62—8—0. జీతము య్యబడును. వెంటనే వ్రాయుడు కొద్ది కాలము మాత్రమే గలవు.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Dandavari St. & 99 Thippayajuvari St, Nellore.